





క్రీడాకారులతో చాకిరీ

పిల్లలకు ఆటలపై ఆసక్తి కల్పించడంతోపాటు వారిలో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం వేసవి క్రీడాశిక్షణ శిబిరాలకు శ్రీకారం చుట్టింది. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం సమ్మర్‌క్యాంప్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులను ప్రమాదకరంగా ఆటో ట్రాలీల్లో శిక్షణకు తీసుకొచ్చారు. వచ్చినవారు స్టేడియంలో రాళ్లు, జెండాలు, బొంగులు, తిని పారేసిన అరటి తొక్కలను మోసుకెళ్తూ కన్పించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల రాక ఆలస్యంతో ఉదయం 8:30 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం 10:30 గంటలకు ప్రారంభించారు. దీంతో విద్యార్థులకు రెండు గంటలు ఎదురుచూపులు తప్పలేదు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి

● ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీసాగర్, చిన్నబెల్లాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మొర్రిగూడెంలో గ్రామానికే చెందిన నాగరాజు–లక్ష్మీ జ్ఞాపకార్థం నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్నయ్య, రైతుబంధు సమితి సమితి మండల కన్వీనర్ జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్, మల్లేశ్, లచ్చన్న, రమేశ్‌రావు ఉన్నారు.

కుంటాల: మండలంలోని లింబా(కే)లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం ప్రారంభించారు. సర్పంచ్ ఆనందరావుపటేల్, ఆత్మ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ గిరీశ్‌కుమార్, గజ్జారాం, సీతఊ నాగభూషణ్, శ్రీకర్‌రెడ్డి, భోజేందర్ తదితరులున్నారు.

టోకెన్లు తీసుకొని రావాలి

ముథోల్: రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు పీఏసీఎస్ బిద్రెల్లి, ముథోల్, ఆష్ట, బాసరలో 6న మక్కలు విక్రయించుకోవచ్చని రైతులు ఏఈవోల దగ్గర టోకెన్లు తీసుకొని రావాలని సూచించారు.



ఖానాపూర్: తర్లపాడ్‌లో కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్, సత్తన్‌పల్లి, పాతఎల్లాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. అంతకుముందు బావాపూర్(ఆర్)లో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. అనంతరం పాతఎల్లాపూర్‌లో మున్నూరుకాపు సంఘ భవనంతోపాటు ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పుప్పాల శంకర్, మోహిద్, మల్లేశ్, సీర్ల లక్ష్మి, శ్రీనివాస్, వాల్‌సింగ్, చంద్రయ్య, రాజమల్లయ్య, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో డీసీఎంఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో డీసీఎంఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ వైస్‌చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, ఎంపీపీ పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీటీసీ గణేశ్, సర్పంచ్‌లు ముత్యంరెడ్డి, లలిత, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, మండలాధ్యక్షుడు క్రిష్టారెడ్డి, వెంకటరాజు, నారాయణ, గంగారాం, శ్రీనివాస్, సురేశ్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

తానూరు మండలంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: దళిత బస్తీ పథకం కింద ప్రభుత్వం భూములు పంపిణీ చేసి పేద దళితుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో దళితబస్తీ పథకం కింద భూములు పొందిన లబ్ధిదారులకు పెట్టుబడి సాయం చెక్కులు అందజేశారు. అనంతరం 69 మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

మండలంలోని డాంగపల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. బెల్‌తరోడాలో మరో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వర్షాకాలంలో సకాలంలో విత్తనాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావ్ పటేల్, వైస్ ఎంపీపీ చంద్రకాంత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, తహసీల్దార్ వెంకటరమణ, ఏవో గణేశ్, సర్పంచ్ విఠల్, చంద్రకాంత్, గోవింద్‌రావ్ పటేల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

కమనీయం..లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

● ఆలయాలకు తరలివచ్చిన భక్తులు

లోకేశ్వరం: మండలంలోని కిష్టాపూర్, నగర్ గ్రామాల్లో శుక్రవారం శ్రీలక్ష్మీ నర్సింహస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు సంతోష్ జోషి ఆధ్వర్యంలో కల్యాణం జరిపించగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శైలజ, నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలోని లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ వేడుక నిర్వహించారు. వేదపండితులు రామకృష్ణ, గణేశ్ ఆధ్వర్యంలో స్వామివారికి కల్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ నిర్మాణ దాతలు, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని అందాకూర్‌లో లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిపించారు. శ్రీదేవి–మహేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి, గౌరీ, కుంకుమార్చనలతోపాటు స్వామివారికి అలంకరణ, అభిషేకం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకండి రమాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు సదాశివ్, రంగయ్య, సర్పంచ్ దాసరి కిషన్, ఎంపీటీసీ మధుకర్, నర్సింగ్‌రావు, రవీందర్ రావు, సాగర్‌రావు, మోతన్న, పృథ్వీదర్‌రావు, కన్నం లక్ష్మణ్, ముత్యం, రాజేశ్వర్, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



లోకేశ్వరం: కిష్టాపూర్‌లో స్వామివారి కల్యాణం



కుంటాల: అందాకూర్‌లో పాల్గొన్న భక్తులు



జామ్‌లో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

భైంసారూరల్: ప్రతి ఒక్కరూ బుద్ధుడి బోధనలు ఆచరించి ముందుకు సాగాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుద్ధపూర్ణిమను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని మహాగాం గ్రామంలో బుద్ధుడి విగ్రహం ఆవిష్కరించి మాట్లాడారు. సర్పంచ్ రాకేశ్, ఎంపీటీసీ పోశెట్టి, ప్రసంజిత్ ఆగ్రే, సొలంకి భీంరావు, శంకర్ చంద్రే, బౌద్ధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం బుద్ధ పూర్ణిమ నిర్వహించారు. బెంబరలో నిర్వహించిన వేడుకల్లో వైస్ ఎంపీపీ చంద్రకాంత్ పాల్గొని మాట్లాడారు. అనంతరం పంచరంగి జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ బాలాజీ, బాశెట్టి రాజన్న, చంద్రకాంత్ యాదవ్, బౌద్ధమహాసభ నాయకులు పాల్గొన్నారు.



మహాగాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: పట్టణంలో శుక్రవారం బుద్ధపూర్ణిమ ఘనంగా నిర్వహించారు. బుద్ధవిహార్‌తోపాటు పలు కాలనీల్లో ది బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. సొసైటీ భైంసా అధ్యక్షుడు ప్రసంజిత్ హేమ్లే, బౌద్ధ, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పొట్టకొడుతున్న అకాల వర్షం



ఓలాలో మొలకలు వచ్చిన పంట చూపుతున్న రైతు

కుంటాల: మండలంలోని ఓలా, కుంటాల, సూర్యాపూర్, అంబకంటి, అందాకూర్, కల్లూర్, లింబా(కే), లింబా(బీ) గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. నువ్వు పంట నేలకొరగగా, మొక్కజొన్న కంకులకు మొలకలు వచ్చాయి.



సూర్యాపూర్‌లో నేలవాలిన నువ్వు పంట

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో కంకులు తడిసి నల్ల రంగులోకి మారాయి. దీంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

విద్యుత్ భద్రత అందరి బాధ్యత

ఖానాపూర్: విద్యుత్ భద్రత మన అందరి బాధ్యత అని ఏడీఈ కె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో విద్యుత్ భద్రతా–పొదుపు సూచనల పోస్టర్‌ను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. రైతులు డీఎస్‌ఎం పద్ధతులు పాటించి నాణ్యమైన విద్యుత్ సరఫరా పొందాలన్నారు. ఎలక్ట్రిక్ హీటర్లు, గ్లీసర్లకు బదులు సోలార్ పరికరాలనే వాడాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలు వివరించారు. కార్యక్రమంలో ఏఈ తిరుపతి, సబ్ ఇంజినీర్ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కుంటాల: విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని భైంసా ఏడీఈ ఆదిత్య పేర్కొన్నారు. విద్యుత్ భద్రత, పొదుపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కల్లూరు సబ్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చార్జింగ్ పెట్టి ఫోన్ మాట్లాడద్దని సూచించారు. అత్యవసర వేళ టోల్ ఫ్రీ నెంబర్ 18004250028 హెల్ప్‌లైన్ నెంబర్ 1912కి కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శివప్రసాద్, సబ్‌ఇంజినీర్ వంశీకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కంటి పరీక్షలపై అవగాహన

తానూరు: మండలంలోని మొగ్లి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ముథోల్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ సాయన్న కంటి పరీక్షలపై అవగాహన కల్పించారు. తానూర్‌లో ఉన్న ఎల్వి ప్రసాద్ కేంద్రానికి వెళ్లి ఉచితంగా కంటిపరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుండలిక్, సిబ్బంది పల్లవి, ఫీల్డ్ సూపర్‌వైజర్ లక్ష్మణ్, నవనిత, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేపై విమర్శలు మానుకోవాలి '

తానూరు: బీజేపీ నాయకులు.. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలని మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో ఆయన మాట్లాడారు. తాలూక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

రుణాలు చెల్లించాలి

లోకేశ్వరం: తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని టీజీబీ మేనేజర్ అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మోర గ్రామంలో బీమా, పంట రుణాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంద భాస్కర్, ఆంజనేయులు, పోశెట్టి, భోజన్న, ప్రకాశ్, టీజీబీ సిబ్బంది పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

కడెం: మండలంలోని ధర్మాజీపేట్‌లో రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం గర్భగుడిలో పూజలు చేసి దేవతామూర్తులు, గడప వనంతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ జోగు ఎత్తారు. కార్యక్రమంలో మోకు దెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, బొమ్మ లచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిబిరాలను ఉపయోగించుకోవాలి

పెంబి: వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉపయోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డీటీడీవో అంబాజీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న క్రీడా శిబిరం పరిశీలించి మాట్లాడారు. వారి వెంట ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి పర్యటన

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్, పెద్దబెల్లాల్, పెర్కపల్లె గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుడు పూర్ణచందర్ నాయక్ పర్యటించారు. గ్రామపెద్దలు, యువకులతో సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

ముథోల్: భారీ వర్షాలతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ముథోల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం సర్వే చేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వేడుకున్నారు.

వీవోఏల సమ్మె

లక్ష్మణచాంద: తమ సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది.

కడెం: వీవోఏలకు కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వీవోఏల నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. అనంతరం కారల్‌మార్క్స్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. సీఐటీయూ నాయకులు, వీవోఏలు ఉన్నారు.

'పట్టణంలో యథేచ్ఛగా నిర్మాణాలు'

ఖానాపూర్: పట్టణంలో ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా.. కమిషనర్, ఇతర అధికారులు మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని ఖానాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, బీజేపీ పట్టణాధ్యక్షుడు నాయిని సంతోశ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి స్థలం ఆక్రమణ విషయమై సూపరింటెండెంట్ వంశీమాధవ్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో బుర్ర రాజారాం, శ్రీనివాస్, జీవన్, బెన్ని తదితరులు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి

కుంటాల: తమ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని మండలంలోని పాతవెంకూర్ గ్రామస్తులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని తన నివాసంలో కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాత్రి, మారుతిపటేల్, గంగన్న, దిలీప్, భూషణ్, మనోహర్ తదితరులు ఉన్నారు.

ప్రొసీడింగ్ అందజేత

మామడ: మండలంలోని కమల్‌కోట్ ఆదర్శనగర్ గ్రామాల సమీపంలో నిర్మించే విద్యుత్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.2.29కోట్ల నిధులు మంజూరయ్యాయి. గతంలో ఇరు గ్రామాల రైతులు విద్యుత్ సమస్యను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మంత్రి.. మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను సర్పంచ్‌లకు అందజేశారు.

వేసవి శిబిరం ప్రారంభం

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని బాగులవాడ శ్రీ సరస్వతీ శిశుమందిర్ కేంద్రంలో 5 నుంచి 13 ఏళ్ల విద్యార్థులకు శుక్రవారం వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు ప్రారంభించినట్లు శిక్షణ సమన్వయకర్త నరేశ్ తెలిపారు. బాలబాలికలకు 'సంస్కృతి సమ్మర్ క్యాంప్' పేరిట సుశిక్షితులైన ఆచార్యులచే చిన్నారులకు ఈనెల 20వరకు శిక్షణ అందిస్తామన్నారు. సరస్వతీమాత ప్రార్థన, సూర్యనమస్కారాలు మంత్ర సహితంగ యోగా, ధ్యానం, నీతికథలు, భగవద్గీత శ్లోకాలు, పద్యాలు, తదితర అంశాలలో శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9704736340లో సంప్రదించాలని కోరారు.

చెక్కు పంపిణీ

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన మంగళి శ్రీనివాస్‌కు రూ.29,500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరవగా.. శుక్రవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో అందించారు. నాయకులు నవీన్, రాజు, కపిల్ తదితరులు ఉన్నారు.

జేపీఎస్‌ల నిరసన

నిర్మల్‌చైన్‌గేట్: తమ సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరసన ఎనిమిదో రోజుకు చేరింది. శుక్రవారం మహిళా కార్యదర్శులు నిరసనలో భాగంగా వినూత్న రీతిలో మెహందీ కార్యక్రమం ద్వారా నిరసన తెలిపారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లకు శుక్రవారం పలువురు మద్దతు ప్రకటించారు మద్దతు ప్రకటించిన వారిలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి రాజు, ఆల్ ఇండియా కిసాన్ మజ్దూర్ యూనియన్ జిల్లా బాధ్యులు గోపి నర్సయ్య, ఖానాపూర్ ఎంపీపీ అబ్దుల్ మోహిద్, శ్రీనివాస్, శంకర్ ఉన్నారు.

ప్రతిష్ఠాపన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్ హరిజనవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.గణపతి పూజ, చండీ హోమం, కుంకుమార్చనలు నిర్వహించారు.

క్లుప్తంగా

అనుమానితులుంటే సమాచారం ఇవ్వండి

లోకేశ్వరం: గ్రామాల్లో అనుమానితులుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లోకేశ్వరం ఎస్సై సాయికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మోర గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామ యువత రాత్రి గస్తీ నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు వాహనదారులు పెండింగ్ జరిమానాలు చెల్లించాలన్నారు. శ్రీనివాస్‌రావు, రమేశ్‌గౌడ్, మంద భాస్కర్, ఖైరొద్దీన్, అసీబొద్దీన్ పటేల్, సాహెందర్, ఆజోబపటేల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలకు నీటిని అందించాలి

పెంబి: హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటిని అందించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మందపల్లిలో ట్రాక్టర్ ద్వారా మొక్కలకు అందిస్తున్న నీళ్లు, డ్రైయినేజీ పూడికతీత పనులు పరిశీలించారు.

గ్రామాల్లో డ్రై డే



నిల్వనీటిని పారబోస్తున్న వైద్యసిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని పీచర, లక్ష్మణచాంద, పొట్టపెల్లి, రాచాపూర్ గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. వైద్యసిబ్బంది సందర్శించి పాతటైర్లు, కుండీల్లో నిల్వనీటిని పారబోయించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడారు. నిల్వనీటితో రోగాల బారిన పడుతామని.. శుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. సిబ్బంది శివకృష్ణ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

'పల్లెపల్లెకు బీజేపీ' ప్రారంభం

తానూరు: మండలంలోని ఎల్విత్, వాడవన గ్రామాల్లో శుక్రవారం బీజేపీ నాయకులు బొస్లే మోహన్‌రావ్‌పటేల్ ఆధ్వర్యంలో 'పల్లెపల్లెకు బీజేపీ గడపగడపకూ మోహన్‌రావ్‌పటేల్' కార్యక్రమం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. హన్మంతరావ్, సంతోశ్, కమలాకర్, జ్ఞానేశ్వర్, సురేశ్ తదితరులున్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పూజలు



సాకెరలో పూజలు చేస్తున్న భక్తులు

సోన్: మండలంలోని సాకెర వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకొని వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

'కేసీఆర్ హయాంలో కులవృత్తులకు అన్యాయం'

ఖానాపూర్: తెలంగాణలో సీఎం కేసీఆర్ హయాంలో కులవృత్తులకు తీరని అన్యాయం జరుగుతుందని బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాదన్‌కుర్తి పంచాయతీ పరిధిలోని చింతల్‌పేట్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సమావేశంలో మాట్లాడారు. పలువురు గంగపుత్రులు బీజేపీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాస్, సంతోశ్, రవీందర్‌రెడ్డి, కిషన్, అనిల్‌రావు, సురేందర్, సురేశ్, స్వామి, రమేశ్, రవి, వెంకట్రాములు, జీవన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌ను అడ్డుకున్న ఆదివాసీలు



నిరసన తెలుపుతున్న ఆదివాసీలు

దస్తురాబాద్: మండలంలోని గొడిసీర్యాల పంచాయతీ పరిధిలోని గోండుగూడలో అంగన్‌వాడీ టీచర్ భుక్య అనూషను విధులు నిర్వర్తించకుండా శుక్రవారం గ్రామానికే చెందిన ఆదివాసీలు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని మున్యాలతండా పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో భుక్య అనూష గతంలో ఆయాగా విధులు నిర్వహించేది. గత నెల 21న ఉన్నత అధికారులు అనూషను పదోన్నతిపై గోండుగూడకు అంగన్‌వాడీ టీచర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మా గూడెంలో చదువుకున్న ఆదివాసీలు ఉండగా.. అధికారులు కావాలనే లంబాడా సామాజిక వర్గం వారిని నియమించారని ఆరోపిస్తూ శుక్రవారం అనూషను అడ్డుకున్నారు. ఇప్పటికే ఈనెల 3న కలెక్టర్‌కు ఆదివాసీలు ఈవిషయమై ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి ఆదివాసీలనే నియమించాలని కోరారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	50
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : రామబాణం

నారాయణ: విరూపక్ష

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: ఆదర్శనగర్ 11కేవి ఫీడర్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో ఆదర్శనగర్, రాంనగర్, ఈద్‌గాం, సిద్దాపూర్, ఫిష్ మార్కెట్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.